నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023
NALGONDA
పేజీలు : 12
PAGES



దేవరకొండ రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్

# బీఆర్ఎస్‌తోనే దేవరకొండ అభివృద్ధి

## రవీంద్రకుమార్‌ను గెలిపించండి. అభివృద్ధి బాధ్యత నాది



- మిగిలి ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- వేగంగా లిఫ్ట్‌ల నిర్మాణం పూర్తి చేస్తాం
- పోడు భూముల సమస్యకు చెక్ పెడతాం
- ఇండస్ట్రియల్ పార్క్, ఖిల్లా అభివృద్ధికి కృషి
- గిరిజన బావోజీలకు ప్యాకేజీ అమలు
- దేవరకొండ రోడ్ షోలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- పెద్దఎత్తున హాజరైన జనం

‘ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో పదేండ్లలో దేవరకొండ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులతో కలిపి రూ.12వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశాం. దేవరకొండ మున్సిపాలిటీలో 100 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. మరోసారి రవీంద్రకుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మిగిలి ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తాం. నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత కూడా నాదే’ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. దేవరకొండలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రోడ్‌షోకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేవరకొండలో ఇండస్ట్రియల్ పార్క్, వేగంగా లిఫ్ట్‌ల నిర్మాణం పూర్తి చేస్తామని, కొత్త మండలాల ఏర్పాటు, గిరిజన బావోజీలకు ధూపదీప నైవేద్యం కింద ప్యాకేజీలు అమలు చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై సీఎం కేసీఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్ ఇంకెవరికీ ఉండదని, కాంగ్రెస్, బీజేపీ మాయమాటలను నమ్మొద్దని సూచించారు. ఈ నెల 30న దుమ్ము లేపుతూ, దమ్ము చూపుతూ కారు గుర్తుపై ఓట్లు పడాలని పిలుపునిచ్చారు. రోడ్‌షోకు పెద్దఎత్తున హాజరైన జనంతో దేవరకొండ గులాబీయమైంది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్23 (నమస్తే తెలంగాణ)/దేవరకొండ*



దేవరకొండ మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం

12లో..

## 20 ఏండ్లలో జరుగని అభివృద్ధిని ఐదేండ్లలోనే చేశాం



తిప్పర్తిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి, చిత్రంలో పార్టీ నేతలు చకిలం అనిల్, సైదులు గౌడ్

- కాశివారిగూడెం, మామిడాల వద్ద బ్రిడ్జిలు నిర్మించాం
- డబ్బు కట్టలకు అమ్ముడు పోయిన నాయకుల మాటలు నమ్మకండి
- మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి
- తిప్పర్తి మండలంలో బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రచారం

3లో..

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ బరితెగింపు



కత్తుల దాడిలో గాయపడిన గూడపూరి సురేశ్

- బీఆర్ఎస్ కార్యకర్తలపై కత్తులు, కర్రలతో దాడి చేసి అరాచకాలు
- గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్
- వేముల వీరేశం నుంచి రక్షణ కల్పించండి
- బీఆర్ఎస్‌లో తిరుగుతున్నారని వీరేశం అనుచరులు దాడి చేశారు : బాధితుడు గూడపురి సురేశ్

9లో..

## 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



త్రిపురారం మండలం మాటూరులో ఎన్నికల ప్రచారానికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్‌కు హారతి పట్టి ఆహ్వానిస్తున్న మహిళలు

- బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం
- కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని చూసి ఓటేయండి
- మీలో ఒకడిగా ఉంటున్న నన్ను మరోసారి ఆశీర్వదించండి
- త్రిపురారం మండలంలో బీఆర్ఎస్ సాగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ ప్రచారం

4లో..